పునరుద్ధరింపలేని వనరులు

1. పునరుద్ధరింపలేని వనరులు?

జ. బొగ్గు, పెట్రోలియం, సహజవాయువులు, ఖనిజాలు

2. పెట్రోలియం ఎక్కడ ఎక్కువగా దొరుకుతుంది?

జ. మధ్యప్రాచ్య దేశాల్లో

3. భూమి లోపలి పొరల్లో అధిక పీడనం, ఆక్సిజన్ లోపం వల్ల బొగ్గు, పెట్రోలియం, సహజ వాయువులు తయారవుతాయి. వీటినేమంటారు?

జ. శిలాజ ఇంధనాలు

4. పెట్రోల్‌తో పాటు ఇంధనాల్లో కలిపే మరో మూలకం?

జ. సీసం

5. కార్బన్ డై ఆక్సైడ్ ఎక్కువై వాతావరణం వేడిగా మారే ప్రక్రియ?

జ. భూగోళం వెచ్చదనం(గ్లోబల్ వార్మింగ్)

6. DNES అంటే?

జ. డిపార్ట్‌మెంట్ ఆఫ్ నాన్ కన్వెన్షనల్ ఎనర్జీ సోర్సెస్

7. కాలుష్యాన్ని కలిగించని, అంతం లేని వనరులను ఏమంటారు?

జ. సంప్రదాయేతర లేదా ప్రత్యామ్నాయ వనరులు

8. రాష్ట్రంలో బొగ్గు గనులు ఉన్న ప్రాంతాలు?

జ. సింగరేణి, గోదావరి ఖని, బెల్లంపల్లి

9. చనిపోయిన మొక్కలు, జంతువుల నుంచి ఏ పద్ధతి వల్ల బొగ్గు ఏర్పడుతుంది?

జ. నాశికా స్వేదనం, కార్బోనిఫికేషన్

10. భూమిపై గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్ తగ్గించి, భూమిని చల్లబరచడంలో సహాయపడే శిలాజ ఇంధనం?

జ. బొగ్గు

11. బొగ్గు నుంచి లభించే పదార్థాలు?

జ. కోల్‌గ్యాస్, అమ్మోనియా లిక్కర్, కోల్‌టార్, కోక్ బొగ్గు

12. హైడ్రోజన్, మీథేన్, కార్బన్ మోనాక్సైడ్‌ల మిశ్రమాన్ని ఏమంటారు?

జ. కోల్‌గ్యాస్

13. నీటిలో కరిగిన అమ్మోనియా వాయువు?

జ. అమ్మోనియా లిక్కర్

14. విద్యుత్ శక్తి తయారీలో ఉపయోగించేది?

జ. కోక్ బొగ్గు

15. అధిక కాలరీల శక్తి ఉన్న బొగ్గు పదార్థం?

జ. కోక్ బొగ్గు

16. పెట్రో అంటే?

జ. రాయి

17. ఓలియం అంటే?

జ. నూనె

18. భూమి లోపల నిర్భేధ్యమైన రెండు వరుసల రాతి ప్రదేశం మధ్య ఉన్న చమురును ఏమంటారు?

జ. పెట్రోలియం

19. ముడి చమురు నుంచి ఇతర ఉత్పాదకాలను వేరు చేసే ప్రక్రియ?

జ. అంశిక స్వేదనం

20. పెట్రోల్‌ను ఏ ఉష్ణోగ్రత వరకు వేడిచేసి ఆవిరి రూపంలో పొడవైన గోపురంలోకి పంపిస్తారు?

జ. 400 డిగ్రీలు

21. గోపురం అడుగు భాగంలోని ఉష్ణోగ్రత?

జ. 400 డిగ్రీలు

22. గోపురం పైభాగంలో ఉష్ణోగ్రత?

జ. 20 డిగ్రీలు

23. అంశిక స్వేదనం ద్వారా ముడి చమురును వేరు చేసే ప్రక్రియ జరిగే ప్రదేశం?

జ. చమరు శుద్ధి కర్మాగారం

24. పెట్రోల్ నుంచి రసాయనాలు లభించే పదార్థాలనేమంటారు?

జ. పెట్రో రసాయనాలు

25. ఇంధనం నూనెను ఏ ఉష్ణోగ్రత వద్ద వేరు చేస్తారు?

జ. 400 డిగ్రీలు

26. డీసిల్ నూనె ఏ ఉష్ణోగ్రత వద్ద వేరవుతాయి?

జ. 350 డిగ్రీలు

27. కిరోసిన్ ఏ ఉష్ణోగ్రత వద్ద వేరవుతుంది?

జ. 250 డిగ్రీలు

28. పెట్రోలియం వాయువును ఏ ఉష్ణోగ్రత వద్ద సేకరిస్తారు?

జ. 20 డిగ్రీలు

29. పెట్రోలు లేదా గాసోలిన్‌ను ఏ ఉష్ణోగ్రత వద్ద వేరు పరుస్తారు?

జ. 170 డిగ్రీలు

32. గోపురం అడుగు భాగంలో మిగిలిపోయిన చమురును ఏమంటారు?

జ. రెసిడ్యువల్ ఆయిల్

33. రెసిడ్యువల్ ఆయిల్‌ను దేనిగా వాడతారు?

జ. కండెనగా

34. రోడ్డు వేయడానికి తారుగా వాడేది?

జ. ఫ్యారాఫిన్ , ఆస్టాల్టు

35. భారతదేశంలో మొట్టమొదటి పెట్రోలియం భావి ఎక్కడ ఉంది?

జ. అస్సాం-డిగ్ బాయి

36. భారతదేశంలో అధిక మొత్తంలో పెట్రోల్ నిక్షేపాలున్న ప్రాంతం?

జ. అరేబియా సముద్రంలోని బాంబేహై

37. పెట్రోలియం తయారీ, దాని వాడకాలను పర్యవేక్షించే ప్రభుత్వ సంస్థలు?

జ. ఆయిల్ అండ్ న్యాచురల్ గ్యాస్ కార్పోరేషన్

ఆయిల్ ఇండియా లిమిటెడ్

38. సహజ వాయువుల్లో ఎక్కువ మొత్తంలో ఉండే వాయువు?

జ. మీథేన్

39. సహజ వాయువుల్లో కొద్ది మొత్తంలో ఉండే వాయువు?

జ. ఈథేన్, ప్రోపేన్

40. ఎరువుల కర్మాగారంలో దేనిని ముడి పదార్థంగా వాడతారు?

జ. సహజ వాయువు